# మన రక్షకుడైన యేసు జన్మాన్ని మనం పండుగగా జరుపుకొంటాం

**ప్రార్థన :** "ప్రియ పరలోకపు తండ్రీ నీవు మాకిచ్చిన అతి గొప్ప బహుమానం మాకందరికీ అత్యంత ప్రియమైన బహుమానం, నీ కుమారుడైన యేసు అని తెలుసుకొని దాని యందానందించడానికి పిల్లలకు ఈ అధ్యయనం సహాయపడేలా చేయండి."


మీ ప్రణాళికలకు, స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

**1. యేసు జన్మాన్ని వివరించే పాటలు పాడండి.**

క్రిస్మస్ సమయంలో కొంత మంది విశ్వాసులు తమ స్నేహితుల ఇండ్ల ముందు పాటలు పాడతారు.

**2. క్రింద ఇవ్వబడిన పశువుల తొట్టి పటాన్ని గీయండి లేదా దానికి రంగులు వేయండి.**

- యేసు పవళించిన మొదటి పడక ఒక పశువుల తొట్టి. దానిలో పశువులకు, గొర్రెలకు తినడానికి మేత వేస్తారు.



- పిల్లలు తాము గీసిన పటాలను క్రిస్మస్ సంబరాల సందర్భంగా పెద్దలకు చూపించాలి.
- యేసు తన్నుతాను తగ్గించుకొని ఏ విధంగా నిరుపేదగా జన్మించాడో ఈ పశువుల తొట్టి మనకు వివరిస్తుందని పిల్లలు పెద్దలకు చెప్పాలి. ప్రజలు ఆయనను అప్పటికి దేవుని కుమారునిగా అంగీకరించలేదు.

**3. లూకా 1:26-38 మరియు లూకా 2:1-20 ఆధారంగా పిల్లలకు యేసు జన్మం గూర్చి వివరించండి.**

- దేవుని కుమారుడైన యేసు యొక్క మానవ జన్మం గూర్చి ఒక పెద్ద పిల్లవాడు లేదా టీచర్ చదివి వినిపించాలి.
- దేవుని కుమారుడు మానవునిగా జన్మించాడనీ అయితే రాజభవనంలో కాక పశువుల శాలలో పుట్టాడని వివరించాలి.

**ప్రశ్నలు :** కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగాలి. ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది.

అ) దేవదూతను చూసినప్పుడు మరియకేమనిపించిది? *లూకా 1:29 చూడండి.*

ఆ) యేసును గూర్చి దేవదూత ఏమని వాగ్దానం చేశాడు? *లూకా 1:32-33 చూడండి.*

ఇ) దేవదూత తెచ్చిన సందేశానికి మరియ ఏ విధంగా స్పందించింది? *లూకా 1:38 చూడండి.*

ఈ) యోసేపు మరియలు బెత్లెహేముకు ఎందుకు వెళ్ళవల్సి వచ్చింది? *లూకా 2:1-3 జనసంఖ్య వ్రాయడానికి అందరూ తమతమ స్వస్థలాలకు వెళ్ళాలని రోమా చక్రవర్తి ఆజ్ఞాపించాడు.*

ఉ) అప్పుడే పుట్టిన శిశువును మరియ ఎక్కడ పడుకోబెట్టింది? *లూకా 2:7 చూడండి.*

ఊ) ఆ రాత్రి గొర్రెల కాపరులెందుకు భయపడ్డారు? *లూకా 2:8-10 చూడండి.*

ఎ) యేసు ఎవరో గొర్రెల కాపరులెలా గుర్తించారు? *లూకా 2:11-12 చూడండి.*

ఏ) యేసును చూచిన తర్వాత గొర్రెల కాపరులేం చేశారు? *లూకా 2:20 చూడండి.*

**4. యేసు జన్మవృత్తాంతాన్ని పిల్లలు నాటికగా ప్రదర్శించాలి.**

ఈ నాటికను ప్రదర్శించడానికి ఆరాధనను నడిపించే ముఖ్య నాయకునితో కలిసి ఏర్పాట్లు చేయండి. వీలైతే కొన్ని వారాల ముందు నుండే సిద్ధపడండి.

- ఒకవేళ సమయం సరిపోకపోతే ప్రాముఖ్యతలేని విషయాలను వదిలేయండి.
- ఒకవేళ పిల్లలు చాలా తక్కువగా ఉంటే పెద్దల సహాయం తీసుకోండి. లేదా సులభంగా ఉండే పాత్రలకు ఇరుగు పొరుగు పిల్లలను ఎన్నుకొండి.
- సందర్భానికి మరియు స్థానిక ఆచారాలకు తగినట్టుగా నాటికలో మార్పులు చేయండి.

**ఉపాధ్యాయులు మరియు పిల్లలు సిద్ధపడాలి :**

- **కథకుడు :** కథను సంక్షిప్తంగా ఎలా చెప్పాలో ముందుగానే సిద్ధపడండి. పిల్లలు ఎప్పుడు ఏమి చెప్పాలో, ఏం చేయాలో వారికి జ్ఞాపకం చేయండి.
- **మరియ మరియు యోసేపు :** ఒక బొమ్మను గుడ్డలో చుట్టి మరియ ఎత్తుకోవాలి. ఆ బొమ్మ యేసు ప్రభువును సూచిస్తుంది.
- **గాబ్రియేలుదూత :** వీలైతే తెల్లని నిలువుటంగీ ధరించాలి. లేదా తెల్లటి దుప్పటిని పై వస్త్రంగా ధరించినా ఫర్వాలేదు.

**చిన్న పిల్లల సిద్ధపాటు :**

- సత్రం యజమాని, ఆవులు, గొర్రెల కాపరులు మరియు గొర్రెల పాత్ర ధరించాలి.
- గొర్రెల కాపరులు పొడవైన చేతికర్రలు పట్టుకోవాలి.
- ఒక పెద్ద తొట్టిలో లేదా డబ్బాలో గడ్డివేసి పశువుల తొట్టిగా ఉపయోగించాలి.

**నాటిక - మొదటి భాగం (మరియ - గాబ్రియేలు దూత)**

**కథకుడు :** లూకా 1:26-38ని కంఠత చెప్పాలి లేదా ఆ వాక్యం ఆధారంగా కథను సంక్షిప్తంగా చెప్పి "గాబ్రియేలు దూత ఏమంటున్నాడో వినండి" అనాలి.

**గాబ్రియేలు :** (బిగ్గరగా మాట్లాడుము) "శుభములు, మరియా, భయపడకుము నీవు కుమారుని కనెదవు, ఆయన యేసు, సర్వోన్నతుని కుమారుడు, ఆయన కాబోవురాజు".

**మరియ :** "నాకు భర్తలేదుగదా!"

**గాబ్రియేలు :** "సర్వోన్నతుడగుదేవుడు నీకు శిశువునిచ్చును".

**మరియ :** "ఇదిగో నేను ప్రభువు దాసురాలను. నీవు చెప్పినట్లుగనే చేయుదును".

**నాటిక - రెండవ భాగం (మరియ, యోసేపు, గొల్లలు, సత్రము యజమాని, పశువులు)**

**కథకుడు :** లూకా 1:26-38ని కంఠత చెప్పాలి లేదా ఆ వాక్యం ఆధారంగా కథను సంక్షిప్తంగా చెప్పి "యోసేపు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**యోసేపు :** మరియా! చక్రవర్తి జనసంఖ్యలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆజ్ఞనిచ్చాడు. మనం మన స్వగ్రామమైన బెత్లెహేం వెళ్లాలి.

**మరియ :** కాని... ఇవ్వాలో రేపో ప్రసవ సమయం.

**యోసేపు :** మరియ చేతిని పట్టుకొని ఒక పక్కకు నెమ్మదిగా నడిపించుకొని వెళ్ళి మళ్ళీ తిరిగి వస్తాడు.

**మరియ :** యోసేపూ! నాకు ఆయాసంగా ఉంది. నడవలేను ప్రసవ సమయం దగ్గర పడుతోంది. ఏదైనా సత్రంలో బస చేద్దాం. అదిగో అక్కడొక సత్రముంది చూడు!

**యోసేపు :** సత్రం యజమాని నిలబడిన దగ్గరికెళ్ళి తలుపు తట్టినట్టుగా సంజ్ఞ చేయాలి. "అయ్యా సత్రంలో చోటుందా?" అని గట్టిగా అడగాలి.

**సత్రం యజమాని :** చోటులేదు, కావాలంటే పశువుల కొట్టంలో ఉండండి.

**యోసేపు :** మరియ చేతిని పట్టుకొని నెమ్మదిగా పశువుల కొట్టం వైపుకు తీసుకెళ్ళాలి.

**పశువులు :** మోకాళ్ళు, చేతులు నేలపై ఉంచి పశువులంతా శబ్దాలు చేస్తూ మరియ చుట్టూ తిరగాలి.

**మరియ :** గుడ్డలో చుట్టిన బొమ్మను తొట్టిలో పడుకోబెట్టి "యేసు జన్మించాడు!" అనాలి.

## మూడవ భాగం – (గొర్రెల కాపరులు మరియు గొర్రెలు)

**కథకుడు :** లూకా 2:8–20లోని కథను చెప్పి లేదా చదివి, "గొఱ్ఱెల కాపరులేమంటున్నారో విందాం" అనాలి.

**గొఱ్ఱెల కాపరులు :** "అబ్బా ఈ రాత్రి చాలా చల్లగా ఉంది" "నక్షత్రాలు ఎంత బాగా ప్రకాశిస్తున్నాయి కదా" "గొఱ్ఱెలు తృప్తిగా నిద్రపోతున్నాయి" అని ఒక్కొక్కరు ఒక్కొక్క మాట అనాలి.

**గొఱ్ఱెలు :** కాపరుల చుట్టూ మోకాళ్ళు చేతుల మీద తిరుగుతూ గొఱ్ఱెలవలె అరవాలి.

**దేవదూతలు మరియు కాపరులు :** కనిపించగానే కాపరులు భయంతో నేల మీద పడిపోవాలి.

**దేవదూతలు :** కాపరులారా భయపడకండి. మీకు శుభవార్త తెచ్చాము. ఒక శిశువు జన్మించాడు. ఆయనే ప్రభువైన క్రీస్తు! బెత్లెహేములోని ఒక పశువులపాకలో పొత్తి గుడ్డలతో చుట్టబడి పశువుల తొట్టిలో పండుకొని ఉన్న ఆయనను మీరు చూస్తారు.

**గొఱెల్ర కాపరుల నాయకుడు :** రండి మనం వెళ్ళి చూసొద్దాం!

**కాపరులు :** యేసు ఉన్న దగ్గరికి పరుగెత్తుకెళ్ళి పశువుల తొట్టివద్ద మోకరించి ఆయనను చూసి తర్వాత లేచి నిలబడాలి.

**కాపరుల నాయకుడు :** దేవునికి స్తోత్రం! ఆయన అభిషిక్తుడైన క్రీస్తుకు స్తోత్రం. దేవుడు మనతో ఉన్నాడు.

**కథకుడు :** నాటిక ప్రదర్శన అయిపోయిన తర్వాత పిల్లలకు మరియు ప్రదర్శనలో సహాయపడిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపాలి.

**ప్రశ్నలు :** పైన 2వ భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను పిల్లలు పెద్దలనడగవచ్చు.

లూకా 2:14 **కంఠస్థం చేయండి.**

**కవిత :** లూకా 1:46–55లో మరియ చేసిన ప్రార్థనలోని మూడు భాగాలను ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి. ఆ తర్వాత క్రింది ప్రార్థనను పిల్లలు మీ తర్వాత చెప్పాలి.

"సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమ కలుగును గాక" (పిల్లలు తిరిగి చెప్పాలి)

"ప్రభువా నీ కుమారున్ని మాకిచ్చినందుకు నీకే స్తోత్రాలు" (పిల్లలు తిరిగి చెప్పాలి)

"నీ కుమారుని కొరకు ఐశ్వర్య సంపదలున్న ప్రదేశాలు ఎంచుకోలేదు" (పిల్లలు తిరిగి చెప్పాలి)

"నీవాయనను పేదవారి వద్దకు నిస్సహాయుల వద్దకు పంపించావు" (పిల్లలు మీ వెనుక తిరిగి చెప్పాలి)

"మమ్ములను అన్ని రకాల దుష్టత్వం నుండి మరియు బాధల నుండి కాపాడడానికి ఆయనను పంపించావు" (పిల్లలు మళ్ళీ చెప్పాలి)

"గొఱెల్ర కాపరులు మరియు దేవదూతలు సంతోషించినట్టుగా మేం కూడ ఆయన పుట్టుకను పండుగగా జరుపుకొంటాం."

"యేసు నామంలో ప్రార్థిస్తున్నాం ఆమెన్!" (పిల్లలు మరలా చెప్పాలి.)

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net